# ప్రేమస్వరూపం

—కాకాని కమల

తెల్లవారు ఝామున ఐదు గంటలకి అలారం మోగుతుంటే బద్ధకంగా నిద్ర మంచంలోంచి లేచాడు ప్రభాకర్.

చలి బాగా ఉంది. అయినా తప్పదు, లేవాలి.

ఈరోజు ఉదయం పది గంటలకి ఒక 'ఇంటర్వ్యూ' అటెండ్ చెయ్యాలి. బివిస్సార్బి వాళ్లు నిర్వహించిన టెస్టు పాసయ్యాడు. ఈరోజు ఇంటర్వ్యూ వాళ్లదే.

ఇంటర్వ్యూ కొత్త కాదు ప్రభాకర్‌కి.

ఇప్పటికే ఇలాంటి ఎన్నో పరీక్షలురాసి ఇంటర్వ్యూలు చేసి అలసిపోయాడు.

కాని ఒక్కటి కల్సి రాలేదు.

గవర్నమెంటు ఉద్యోగార్హతకి ఇంకొక్క సంవత్సరమే గడువుంది. ఈలోగా సర్కారీ ఉద్యోగం లభించకపోతే తన బ్రతుకు అగచాట్ల పాలు అవుతుంది.

అందాక ప్రతీ ఇంటర్వ్యూ జాగ్రత్తగానే చేస్తున్నాడు.

కాని ఎందుకో... ఒక్కటి కల్సి రావటంలేదు.

ఎమ్.కామ్ డిస్టింగ్‌షన్‌లో పాసయ్యాడు. తెలుగు — ఇంగ్లీషు టైపు, షార్టుహ్యాండ్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఈవెనింగ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్స్ చేస్తూ పగలు ఒక చిన్న కంపెనీలో పని చేస్తున్నాడు.

కానీ అతని అర్హతకి తగిన నిలకడైన ఉద్యోగం ఏది అతడ్ని ఇంతవరకు వరించలేదు.

"ఈ రోజుల్లో రికమెండేషన్, లంచమూ లేకుండా గవర్నమెంటు ఉద్యోగం చేజిక్కడం కష్టం. నువ్వు కూడా ఎవర్ని అయినా పట్టుకో" అని స్నేహితులు పోరుతున్నారు.


కాని ఆ మాటంటే ప్రభాకర్ తండ్రి అంతెత్తున లేస్తున్నాడు.

"నిన్ను ఇంత చదివించింది చాలకా, ఇంకా లంచాలు ఇచ్చి ఉద్యోగం కూడా వేయించాలా? ఆడలేక మద్దెల ఓటన్నదిట. ఉద్యోగాలన్నీ లంచం తోనో, రికమెండేషన్‌తోనో లేవు. మెరిట్‌మీద కూడా ఉన్నాయి. వాతనయితే ఉద్యోగం సంపాదించుకొని మగాడ్ని అని నిరూపించుకో. లేదూ కన్న పాపానికి నేనే ఇంత ముద్ద పారేస్తాను" అంటూ తండ్రి హీనంగా మాట్లాడుతున్నాడు అస్తమానం.

"పనిపాట లేకపోయినా తిండికి మాత్రం లెక్క తక్కువ కాదు. ఇంకా వీడి అబ్బాయికి ఉద్యోగం రాలేదా? అంటూ ఇరుగు పొరుగు పీకేస్తున్నారు" అంటూ తల్లి నస.

"అన్నయ్యా. నీకు ఉద్యోగం వస్తే నాకు మెటల్ సిల్క్ చీర కొనిస్తానన్నావుగా. ఇంకా ఎప్పుడు?" అంటూ చెల్లెలు పోరు.

"ఏరా తమ్ముడూ! నీకు ఉద్యోగం వస్తే మీ బావగారికి విమల్ సూటింగ్ ఇప్పిస్తానన్నావుటగదా? ఇంకా ఎప్పుడు?" అంటూ అక్కగారి హాస్యం.



"నాకు సూట్ కొనివ్వాల్సి వస్తుందని అసలు ఉద్యోగమే ఒద్దు అనుకున్నాడేమో అడుగు అని వాళ్ళ బావగారి ముక్తాయింపు!"

పుట్టి పెరిగిన ఇల్లు, తల్లి తండ్రి, అప్పచెల్లెళ్లు అయినా ఇల్లు నరకంగా తయారయ్యింది. అందాక ఆరువందలకి కక్కుర్తిపడి కంపెనీ ఉద్యోగంలో చేరాడు.

ఇంటర్వ్యూ అనుభవాలు ఎక్కువ అవుతున్నకొద్దీ నిరాశా నిస్పృహలు ఎక్కువ అవుతున్నాయి.

లంచం... రికమెండేషన్ లాంటివి లేకుండా ప్రభుత్వోద్యోగం దొరకడం గగనకుసుమం అని తెలుసు...

ఆ కుసుమాన్ని అందుకోమంటాడు తండ్రి.

కాని అందటంలేదు.

అలా అని తను చేతులు ముడుచుకుని కూర్చోలేదు. అందినదేదో చేస్తూనే ఉన్నాడు. తన


అవసరాలకి ఉంచుకొని మిగిలింది తల్లిచేతికి ఇస్తున్నాడు. కాని వాళ్లకి వేలకి వేలు సంపాదించే కొడుకు కావాలి. తనకి పెద్ద ఉద్యోగం వస్తే అది అడ్డం పెట్టుకుని వేలకి వేలు కట్నం తీసుకువచ్చే కోడల్ని తెచ్చుకోవాలని అత్యాశ!

బంధుత్వాలు ప్రేమలకి అర్థం తెలుస్తున్న కొద్దీ అతనికి మతి చలిస్తూంది. స్వంత ఇల్లే అయినా నరకం లాగా అనిపిస్తోంది.

ఇంట్లో ఉండాలి అనిపించటం లేదు.

కాని ఏది తప్పటం లేదు.

•




''వద్దు'' అనుకుంటూనే కనిపించిన ఉద్యోగాని కల్లా అప్లై చెయ్యటం, ఇంటర్వ్యూలకెళ్లటం, కంపెనీ పని అయిపోయాకే ఇంటికి రావటం....

ఆశ— నిరాశలమధ్య రోజులు గడిచిపోతున్నాయి

ముఖ్యంగా ఈ ఇంటర్వ్యూమీద చాలా ఆశలు పెట్టుకున్నాడు.

కారణం రిటన్ టెస్ట్ చాలా బాగా రాశాడు.

ఇంటర్వ్యూ కూడా బాగా చెయ్యాలని కృషి చేస్తున్నాడు.

ఈ ఏటితో గవర్నమెంటు సర్వీస్ అర్హత దాటిపోతుంది.

ఈ ఉద్యోగం చేజిక్కితే సరే, లేకపోతే భవిష్యత్తు శూన్యంగా కనిపిస్తుంది.

ఈ ఉద్యోగం దొరక్కపోతే ఉత్తరం రాసిపెట్టి ఇంట్లోంచి వెళ్లిపోదామని నిర్ణయించుకొన్నాడు కూడా.

పెళ్లికాని ఆడపిల్ల, ఉద్యోగంరాని మగవాడి స్థితి ఎంత హీనంగా ఉంటుందో ఇప్పుడిప్పుడే అర్థం అవుతూంది.

ఆలోచనలమధ్య నిద్రమత్తు విదిల్చుకుంటూ బద్ధకంగా కప్పుకొన్న దుప్పటి తొలగించాడు. రాత్రి ఒంటిగంటదాకా ఆ జి.కె పుస్తకాలు, కాంపిటీషన్ సక్సెస్ చదువుతూ కూర్చున్నాడేమో... నిద్ర చాలక కళ్లు కూరుకుపోతున్నాయ్.

గదిలో లైటువేసి పుస్తకాలు, గైడ్లు ముందేసుకుని కూర్చున్నాడు. కాని రెప్పలు విడివడటంలేదు.

''చల్ల నీళ్లతో ముఖం కడుక్కుందాం'' అనుకుంటూ గది తలుపులు తెరిచి వసారాలోకి వచ్చి లైటు వేశాడు.

అంతే!

ఆ లైటు వెలుతురికి కాబోలు కిటికీలో కూర్చున్న పిల్లి ''మ్యావ్ మ్యావ్'' అంటూ వసారాలోకి దూకి ప్రభాకర్ని దాటుకుంటూ తెరిచిన తలుపులోంచి పెరట్లోకి పారిపోయింది.

ఆ నల్లపిల్లిని చూస్తూనే నిలువునా నీరు కారిపోయ్యాడు ప్రభాకర్.

అతని మత్తు అంతా దిగిపోయింది.

''ఛీ... ఛీ... పొద్దున్నే వెధవపిల్లి శకునం. ఈ ఇంటర్వ్యూ కూడా నాశనం అయినట్లే''

అతని మనసంతా ఎలాగో అయిపోయింది.

ప్రక్కనే గూట్లోవున్న రూళ్ల కర్ర తీసి గురిచూసి బలంగా పిల్లి మీదికి విసిరాడు.

పెరట్లో చీడీలమీద తచ్చాడుతున్న ఆ పిల్లి కాళ్లకి రూళ్లకర్ర బలంగా తగిలిందేమో... ''మ్యావ్ మ్యావ్ మ్యావ్...'' అని దీనంగా ఆర్తనాదం

చేస్తూ, కుంటుతూ ఆ పిల్లి చెట్లలోకి పారిపోయింది

"పాడుముండా ఛావ్" అనుకుంటూ కసిగా ఆ కర్రి తీసుకొని మళ్లీ పిల్లి వెళ్లిన దిశగా చెట్లమీదకి గిరాటేశాడు.

చల్లనీళ్లతో ముఖం కడిగి తిరిగి గదిలోకి వచ్చాడు.

జి.కె. పుస్తకాలు ముందేసుకుని కూర్చున్నాడు గాని మనసు పుస్తకాలమీదకి పోవటం లేదు.

"ఎంత చదివినా ఏం లాభం?" అన్ననిరాశ. పైగా ఈ వెధవ పిల్లి శకునం... పొద్దున్నే. తన బతుకు నాశనానికి వచ్చింది ఇదంతా. తనతోపాటు పి.జి పూర్తిచేసిన తన స్నేహితుల తండ్రులంతా అంతో ఇంతో ముడుపులు పట్టించి నలుగుర్ని పట్టుకొని కొడుకుల్ని ఉద్యోగాల్లో ఇరికించారు.

ఇప్పుడు వాళ్లంతా రెండు మూడేళ్ల సర్వీసుతో మంచి హోదాల్లో స్థిరపడ్డారు.

కాని తను?

ఇంకా ఉద్యోగాన్వేషణలోనే కొట్టుమిట్టాడుతున్నాడు.

మారుతున్న కాలంతోపాటు మారటం తన తండ్రికి చాతకాలేదు.

మారే కాలాన్ని అధిగమించటం తనకి చాతకాలేదు.

అందుకే ఆశా— నిరాశల మధ్య తన బ్రతుకు నిస్తేజం అయిపోతూంది.

ఆలోచిస్తూనే జి.కె పుస్తకాలు తిరగెయ్యసాగాడు

* * *

ఆరోజు ఉదయం పదిగంటలకి కాస్త ముందే ఇంటర్వ్యూలు జరిగే ఆఫీసుకి వెళ్లాడు. పన్నెండు గంటల ప్రాంతంలో ప్రభాకర్ వంతు వచ్చింది.



### బెటర్ జడ్జి

హలో బ్రదర్ ఏంటే వర్గం ఒకటి 'ఫెయిలయింది' అనే టాక్ స్ప్రెడ్ చేసింది. కొంతకాలం 'ట్విన్ బ్రదర్స్' అని పెదవ్విరిచింది. ఏది ఏమయినా నాగార్జున నటన అన్నిటినీ కొట్టిపారేసి స్టాండర్డ్ కలెక్షన్స్‌తో కొనసాగులోంది. మాటల సందర్భంగా నాగార్జున సక్సెస యినా, ఫెయిల్యూర్ ఆయినా అంటగడితే అంటదు. అసలు విషయం బావుండాలి. ప్రేక్షకుడికి నచ్చాలి. ఈ రోజు తనపరభేదం మరచిపోయి స్వార్థంతో సినిమాని చూసి ఎంజాయ్ చేయగలిగేది ప్రేక్షకుడొక్కడే. ప్రేక్షకుడే బెటరు జడ్జి అంటున్నాడు

—సాయిరాం

ఇంటర్వ్యూలో పెద్దగా ఏం అడగలేదు.

"పి.జి పూర్తిచేసి నాలుగేళ్లు దాటుతున్నా ఇంకా ఉద్యోగం ఎందుకు రాలేదు?" అన్నారు.

"తెలియదా. నా శాయశక్తులా పరీక్షలు బాగానే రాస్తున్నా. ఇంటర్వ్యూ బాగానే చేస్తున్నా."

"పరీక్షలు బాగా రాసి, ఇంటర్వ్యూ బాగా చేస్తే ఉద్యోగం రావాలి కదా?"

"అఫ్‌కోర్సు"

"ప్రస్తుతం ఏం చేస్తున్నారు?"

"ఒక బిస్కెట్ కంపెనీలో టెంపరరీగా చేస్తున్నాను."

ఇలాంటివే మరో రెండు చిన్న చిన్న ప్రశ్నలు అడిగారు.

ఇంటర్‌వ్యూ తృప్తిగా అనిపించలేదు.

ఏదో లాంఛనానికి పిలిచారు. ఆ పాడుముండా పిల్లి పొద్దున్నే వెధవ శకునం వచ్చినప్పుడే అనుకున్నాను. ఇదీ నాశనమేనని" తనని తాను తిట్టుకొంటూ ఇంటికి వచ్చాడు.

"ఎలా అయ్యిందిరా ఇంటర్వ్యూ?" ఇంటికి రాగానే తండ్రి అడిగాడు.

"బాగానే చేశాను."

"సర్లే. ఇంతకు ముందు అయిన ఇంటర్వ్యూలు అన్నీ నువ్వు బాగా చెయ్యలేదు గనకనా?" అన్నాడు.


ఆ మాటల్లోని వ్యంగ్యం ప్రభాకర్ మనసుని సూటిగా తాకింది.


"సర్లెండి. కొడుకుల్ని కనంగానే సరా? వాళ్ల ప్రయోజకులు కావద్దూ. వేలకి వేలు సంపాదించి తల్లిదండ్రుల చేతుల్లో పోసే కొడుకులు పుట్టటం ఎంతో పూర్వజన్మ సుకృతం. అది మనలాంటి వాళ్లకి ఎక్కడిది?" తల్లి దీర్ఘం తీస్తుంటే గబగబా తన గదిలోకి వచ్చేశాడు.

రోజూ అలవాటుగా వచ్చే పిల్లి కుంటుకుంటూ పెరట్లో తిరుగుతుంటే దాని కాలు ఇంకా విరగ్గొట్టాలన్నంత కసి...

* * *

రెండు నెల్లు గడిచి పోయాయి.



### విజయం

"మీ చిత్రం విజయానికి కారణం?"

"అదే! మాకు అర్థంగావడంలేదు.

—బి.వి.ఎస్.బాబు (తెనాలి)

* *

### బైపాస్ పాస్

"నన్ను ఎందుకు ప్రేమించావ్ రాణీ...?"

"ఏదో కాస్త. బైపాస్ పాస్ కావటానికి రాజూ".

—మాడిశెట్టి బ్రదర్స్ (నర్సరావు పేట)

ఆరోజు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి "ఏవో ఉత్తరాలు వచ్చాయిరా. నీకో విహా నాన్నగారికో చూసుకో..." అంటూ తల్లి మూడు ఉత్తరాలు ఇచ్చింది.

నిరాశక్తంగా వాటిని తిరగేశాడు.

ఒకటి ఎల్.ఐ.సి ఆఫీసునుంచి ప్రీమియం డ్యూ ఉందని తండ్రికి వచ్చింది.

ఇంకొకటి కూడా తండ్రికే ... ఎవరో ఫ్రెండ్ రాశాడు.

మరో ఉత్తరం అతనికే ప్రభాకర్‌కి బి.ఎస్.ఆర్.బి వాళ్ల దగ్గర్నుంచి "రిగ్రేట్" లెటరో లేక...

వణికే చేతుల్తో కవర్ చింపాడు.

ఉత్తరంలోని విషయం అర్థం అయ్యేసరికి అతని కళ్లు పత్తికాయల్లా అయ్యాయి గొంతులో ఒక చిన్న కేక....

ఆనందమో దు:ఖమో ఒక సన్నని అల గుండెలోనుంచి ఉప్పొంగసాగింది.

"అమ్మా!" అని గట్టిగా అరవబోయ్యాడు.

కాని గొంత మూగబోయింది.

ఇంటర్వ్యూలో అతను సెలక్టు అయినట్టు, ఎస్.బి.ఐలో అతనికి పోస్టింగ్ ఇస్తున్నట్లు తెలియచేస్తున్న ఉత్తరం అది.

కలో వాస్తవమో అన్నట్లు ఆ ఉత్తరాన్ని పదే పదే చదవసాగాడు.

ఇంతలో "మ్యావ్ మ్యావ్" అంటూ దబ్బున నల్లపిల్లి కిటికీలోంచి వసారాలోకి దూకింది.

ఆరోజు ఇంటర్వ్యూ ఉదయం పిల్లి శకునం రావటం, తను కోపంతో దాని కాలు విరగ్గొట్టడం జ్ఞాపకం వచ్చింది.

అది ప్రభాకర్ని చూసి భయంతో "మ్యావ్ మ్యావ్" అంటుంటే ఎంతో జాలేసింది.

చప్పున ఒంగి ఒడుపుగా ఆ పిల్లిని దొరకబుచ్చుకొని గుండెకి హత్తుకుంటూ దాన్ని ఒళ్లంతా ముద్దులు కురిపించసాగాడు.

*